# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

బుధవారం 6 డిసెంబర్ 2023
WEDNESDAY, DECEMBER 6, 2023

HYDERABAD

పేజీలు : 8
PAGES




ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న బేగంపేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు

## అధైర్యపడొద్దు.. అండగా నేనున్నా

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

3





# 4 నెలలు.. ₹914 కోట్లు

- ఇది జీహెచ్ఎంసీ ఆస్తి పన్ను వసూలు లక్ష్యం
- ఈ ఆర్థిక సంవత్సరం టార్గెట్ రూ.2100 కోట్లు
- ఇప్పటి వరకు వసూలయింది రూ.1186 కోట్లు
- రాబోయే వంద రోజుల పాటు ట్యాక్స్ సిబ్బందికి వీక్లీ టార్గెట్లు
- మార్చి నెలాఖరునాటికి లక్ష్యాన్ని అధిగమించడమే ప్లాన్
- క్షేత్రస్థాయిలో వసూళ్లు రాబట్టడం సవాల్ అంటున్న సిబ్బంది



సిటీబ్యూరో, డిసెంబర్ 5 (నమస్తే తెలంగాణ) : ఆస్తిపన్ను వసూలులో నిర్ధేశిత లక్ష్యాన్ని అధిగమించడం అధికారులకు సవాల్‌గా మారింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికిగానూ ఆరు జోన్ల పరిధిలో రూ.2100 కోట్ల టార్గెట్‌ను విధించారు. అయితే ప్రస్తుతం మంగళ వారం నాటికి దాదాపు రూ. 1186 కోట్ల మేర వసూలు అయింది. ఇంకా రూ.914 కోట్ల మేర లక్ష్యాన్ని అందుకోవాల్సి ఉంది. అయితే అసెంబ్లీ ఎన్నికలతో రెండు నెలల పాటు ఆస్తిపన్ను వసూలులో వేగం తగ్గింది. టార్గెట్‌ను పూర్తి చేయడంపై కమిషనర్ ఆస్తిపన్ను బకాయిలపై దృష్టి సారించారు. పన్ను వసూళ్లలో వేగం పెంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగానే రూ.914 కోట్ల బకాయిలలో ఈ నెలాఖరు నాటికి రూ.231 కోట్ల లక్ష్యాన్ని ఖరారు చేశారు. ఇప్పటి వరకు ఎక్కువగా ఖైరతాబాద్‌లో రూ.300 కోట్ల మేర వసూలు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం నాలుగు నెలలలో నెలకు సరాసరి రూ.240 కోట్ల లక్ష్యంతో కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు సిబ్బందికి వీక్లీ టార్గెట్‌లు ఇవ్వాలని, ఫలించకుంటే రోజువారీ టార్గెట్లు ఇచ్చి వసూళ్లు రాబట్టాలని ప్లాన్ చేస్తున్నారు. అధికారుల కార్యాచరణ అమలు మాత్రం క్షేత్రస్థాయిలో కష్టసాధ్యంగానే ఉంటుందంటూ సిబ్బంది చెబుతున్నారు. పండుగలు, పార్లమెంట్ ఎన్నికలు ప్రధాన అడ్డంకిగా మారే అవకాశాలు కనబడుతున్నాయని పేర్కొంటున్నారు.

2023-24
నిర్దేశిత లక్ష్యం..
వసూలు
(రూ.కోట్లలో)





| | | |
|---|---|---|
| 1. ఎల్బీనగర్ | 320.94 | 164 |
| 2. చార్మినార్ | 150.91 | 79 |
| 3. ఖైరతాబాద్ | 546.07 | 300 |
| 4. శేరిలింగంపల్లి | 447.28 | 276 |
| 5. కూకట్‌పల్లి | 346.95 | 202 |
| 6. సికింద్రాబాద్ | 287.85 | 165 |
| | 2100.00 | 1186 |

## జీహెచ్ఎంసీలో స్టాండింగ్ కమిటీ ఎన్నికకు కసరత్తు

త్వరలోనే నోటిఫికేషన్.. ఏర్పాట్లలో అధికారులు

3

# చల్లబడిన నగరం

### గ్రేటర్‌వాసులను వణికించిన ఈదురు గాలులు

### మిగ్‌జాం ప్రభావంతో ఇబ్బందులు

సిటీబ్యూరో, డిసెంబర్ 5 (నమస్తే తెలంగాణ) : మిగ్‌జాం ప్రభావంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈదురుగాలులు తీవ్రంగా వీచడంతో ఇంట్లో నుంచి బయటకు వెళ్లేందుకు ప్రజలు ఇష్టపడలేదు. మంగళవారం నుంచి కురుస్తున్న వర్షానికి విద్యార్థులు, ప్రజలు, పలు కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు రాకపోకల్లో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. రెండు రోజులపాటు వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. నగరవాసులు పలు జాగ్రత్తలు పాటించాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. నగరంలో మంగళవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 24.6 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 20.6 డిగ్రీ సెల్సియస్‌గా, గాలిలో తేమ 80శాతంగా నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.



మంగళవారం ఉదయం ఖాజాగూడ రోడ్‌లో వాహనదారులు